ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికే ఆదర్శం కావాలి

• గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా • ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డితో సమావేశం • కొత్త కోర్సులపై సమీక్ష

మనతెలంగాణ/హైదరాబాద్: ఉన్నత విద్యలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు. లోక్ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి, ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన వినూత్న విద్యా కార్యక్రమాలు, అమలు తదితర అంశాలపై వివరంగా సమీక్ష నిర్వహించారు. 2026 27 విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఛాన్సలర్ ఉన్నత విద్యామండలిని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, మారిటైమ్, ఫిన్‌టెక్, క్లైమేట్ గవర్నెన్స్, లైఫ్ సైన్సెస్, ఫుడ్ టెక్నాలజీ తదితర అభివృద్ధి చెందుతున్న, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన రంగాలలో ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టిన నూతన కోర్సుల గురించి గవర్నర్‌కు వివరించారు. జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఇపి 2020)తో పాటు అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. అలాగే జాతీయ ప్రాధాన్యతలు, పరిశ్రమల అవసరాలు, భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఈ కోర్సులను రూపొందించినట్లు వివరించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధి ఆధారిత, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ప్రవేశపెట్టడం పట్ల ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా హర్షం వ్యక్తం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో చికోటి ప్రవీణ్‌ను విచారించిన సిట్

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో భాగంగా బిజెపినేత చికోటి ప్రవీణ్‌ను బంజారాహిల్స్‌లోని సిట్ అధికారులు విచారించారు. దాదాపు గంటన్నర పాటు చికోటి ప్రవీణ్‌ను విచారించిన అధికారులు ఆయన స్టేట్ మెంట్‌ను రికార్డు చేశారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని సిట్ కార్యాలయంలో చికోటి ప్రవీణ్‌ను సిట్ అధికారులు విచారించారు. విచారణ అనం తరం చికోటి ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ తన ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందంటూ గతంలోనే తాను డిజిపికి ఫిర్యాదు చేశానని గుర్తుచేశారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావు ఈ అక్రమ ట్యాపింగ్ వ్యవహారంలో అత్యంత కీలక పాత్ర పోషించారని నేరుగా ఆరోపించారు. కేవలం కొందరివే కాకుండా, ఏకంగా 2 వేలకు పైగా ఫోన్లను అక్రమంగా ట్యాపింగ్ చేశారన్నారు. ఈ కేసు వెనుక ఉన్న అసలు సూత్రధారులు, పెద్ద తలకాయల నిజాలు బయటకు రావాలంటే నిందితులకు వెంటనే 'నార్కో అనాలసిస్ టెస్ట్' చేయాలని చికోటి ప్రవీణ్ డిమాండ్ చేశారు. రాధాకిషన్ రావు కూడ బెట్టిన అక్రమ ఆస్తులపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలన్నారు. ఒకవేళ ఇక్కడి అధికారులు గనుక పట్టించుకోకపోతే ఈ వ్యవహార ంపై కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఇడి,సిబిఐలకు లేఖ రాస్తానని ఆయన హెచ్చరించారు.

వాన్‌పిక్ ఆస్తుల వ్యవహారంలో ఇడి పిటిషన్ డిస్మిస్

మన తెలంగాణ/హైదరాబాద్ : వాన్‌పిక్ ఆస్తుల విడుదలకు వ్యతిరేకంగా ఇడి దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇడి జప్తు చేసిన వాన్‌పిక్ ఆస్తులను విడుదల చేయాలని గతంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. ట్రిబ్యునల్ ఆదేశాలను హైకోర్టులో ఇడి సవాల్ చేసింది. ఈ వ్యవహారంలో క్విడ్‌ప్రోకో జరిగిందని ఇడి వాదనలు వినిపించింది. ట్రిబ్యునల్ ఉత్తర్వులపై స్టే విధించాలని హైకోర్టును కోరింది. ఈ ఆస్తులు ఎలాంటి ముడుపులు, నేరపూరిత రాబడుల ద్వారా సంపాదించినవి కావని వాన్‌పిక్ తరఫున న్యాయవాదులు హైకోర్టులో తమ వాదనలు వినిపించారు. ప్రారంభంలో ఇడి జారీ చేసిన తాత్కాలిక అటాచ్‌మెంట్ ఉత్తర్వులు సరైనవి కావన్నారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ఫాల్కన్ కేసులో వరల్డ్ లైన్ ఈ-పేమెంట్ గేట్‌వే ఉపాధ్యక్షుడు అరెస్ట్

మన తెలంగాణ/హైదరాబాద్ :దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ మోసం కేసులో రాష్ట్ర సిఐడి కీలక పురోగతి సాధించింది. ముంబైకి చెందిన వరల్డ్ లైన్ ఈ పేమెంట్ గేట్‌వే సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మొహిద్దీన్‌ను అరెస్ట్ చేసినట్లు సిఐడి డైరెక్టర్ జనరల్ చారుసిన్హా శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ యాప్, వెబ్‌సైట్ ద్వారా ప్రముఖ బహుళజాతి సంస్థల పేర్లతో నకిలీ పెట్టుబడి పథకాలను సృష్టించి, తక్కువ వ్యవధిలో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పెట్టుబడిదారులను మోసగించినట్లు విచారణలో తేలింది. ఈ విధంగా దేశవ్యాప్తంగా 7,056 మంది నుంచి సుమారు రూ. 4,215 కోట్ల డిపాజిట్లు సేకరించినట్లు అధికారులు గుర్తించారు. అరెస్టు చేసిన షేక్ మొహిద్దీన్‌ను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించిందని, కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు సిఐడి పేర్కొంది.

నీట్ యూజీ రీ-ఎగ్జామ్‌కు లైన్ క్లియర్

• అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ



న్యూఢిల్లీ: జూన్ 21న జరగనున్న నీట్‌యూజీ 2026 పునఃపరీక్షకు సంబంధించిన రెండు పిటిషన్లపై అత్యవసర విచారణ చేపట్టాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని కేసులను జస్టిస్ పీ.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం జూలైలో విచారిస్తుందని స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తి వి. మోహనలతో కూడిన ధర్మాసనం ముందు విద్యార్థుల తరపు న్యాయవాదులు అత్యవసర విచారణ కోరగా, ప్రస్తుతం నీట్‌కు సంబంధించిన అన్ని అంశాలు జస్టిస్ నరసింహ ధర్మాసనం పరిధిలో ఉన్నాయని కోర్టు పేర్కొంది. మే 3న నిర్వహించిన నీట్‌యూజీ పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేయబడగా, పునఃపరీక్షను జూన్ 21న నిర్వహించాలని జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) నిర్ణయించింది. అయితే పరీక్ష తేదీని నిర్ణయించిన విధానం అన్యాయమని, విద్యార్థులకు సరిపడా సన్నద్ధత సమయం ఇవ్వలేదని పిటిషనర్లు ఆరోపించారు.దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన విద్యార్థుల నుంచి వచ్చిన వినతిపత్రాలను కోర్టు ముందు ఉంచిన పిటిషనర్లు, పరీక్ష రద్దు కారణంగా విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. పరీక్షా సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీల ఘర్షణ, ప్రయాణ ఇబ్బందులు, మానసిక ఆరోగ్య సమస్యలు కూడా ఎదురవుతున్నాయని తెలిపారు. పరీక్షను మళ్లీ నిర్వహించడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే అభ్యర్థులకు తగినంత సమయం ఇవ్వకుండా జూన్ 21 తేదీని ఖరారు చేయడమే తమ ప్రధాన అభ్యంతరమని పిటిషన్‌లో వివరించారు. పునఃపరీక్షను వాయిదా వేసి కొత్త తేదీని ప్రకటించాలని కోర్టును కోరారు. ఇదిలా ఉండగా, మే 29న నీట్‌యూజీకి సంబంధించిన పలు పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు, అసలు సమస్యకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఇటువంటి వివాదాలు ఆగవని వ్యాఖ్యానించింది. అప్పట్లో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, యువత ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని కోర్టుకు తెలిపారు. జూన్ 21 పునఃపరీక్ష కోసం కొత్త భద్రతా వ్యవస్థలను కూడా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

కొత్త అడ్మిట్ కార్డులు తప్పనిసరి: ఎన్‌టీఏ

జూన్ 21న జరగనున్న నీట్‌యూజీ 2026 పునఃపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ కొత్త అడ్మిట్ కార్డులను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) సూచించింది. ఈ మేరకు విద్యార్థులకు ఎస్ఎంఎస్‌లు, ఈమెయిల్లు, వాట్సాప్ సందేశాలు పంపుతున్నట్లు తెలిపింది. అదే సమయంలో నకిలీ సందేశాలు, మోసపూరిత లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్‌యూజీ పరీక్ష రద్దు కాగా, జూన్ 21న పునఃపరీక్ష జరగనుంది. ఈ పరీక్షకు సంబంధించిన అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. అధికారిక ఎస్ఎంఎస్‌లు ఎన్ఐసీపీఈపీ ఐడీ నుంచి, ఈమెయిల్లు ఎన్‌టీఏ అధికార మెయిల్ నుంచి మాత్రమే వస్తాయని తెలిపింది. అలాగే అధికారిక వెబ్‌సైట్ ద్వారానే అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. ఎన్‌టీఏ ఎప్పుడూ డబ్బులు అడగదని, ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ కీలు లేదా లీకైన మెటీరియల్ పంపదని స్పష్టం చేసింది. వాట్సాప్‌లో కూడా బ్లూ టిక్‌తో ధృవీకరించబడిన ఎన్‌టీఏ ఖాతా నుంచే సమాచారం వస్తుందని పేర్కొంది. ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు లేదా చెల్లింపులు కోరే ఏ సందేశమైనా మోసపూరితమని హెచ్చరించింది. మే 3 పరీక్షకు జారీ చేసిన అడ్మిట్ కార్డులు ఇక చెల్లవని, కొత్త పరీక్షా కేంద్రాలు, రోల్ నంబర్లు కేటాయించిన అభ్యర్థులు తప్పనిసరిగా తాజా అడ్మిట్ కార్డులను ఉపయోగించాలని ఎన్‌టీఏ సూచించింది. ఇప్పటికే కొత్త అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకున్న వారు మళ్లీ డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

హైదరాబాద్ వాసి మణిదీప్ ఫిన్‌లాండ్‌లో అదృశ్యం

45 రోజులు గడుస్తున్నా దొరకని ఆచూకీ

మన తెలంగాణ/హైదరాబాద్ : ఉన్నత చదువుల కోసం ఫిన్‌లాండ్‌కు వెళ్లిన తెలంగాణలోని హైదరాబాద్ వన స్థలిపురం వైదేహినగర్‌కు చెందిన జి. మర్లత, ముత్యంరెడ్డిల కుమారు డు గంద్ర మణిదీప్‌రెడ్డి అదృశ్యమై 45 రోజులు గడుస్తున్నా జాడ తెలియలేదు. మణిదీప్‌రెడ్డి అక్కడలాతి పట్టణంలోని ప్రసిద్ధ ఎల్‌యూటీ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత నెల మే 4వ తేదీన మణిదీప్ తన తల్లిదండ్రులతో ఫోన్‌లో చివరిసారిగా మాట్లాడాడు. అయితే మే 5వ తేదీ నుంచి అతని మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ రావడం, ఎన్నిసార్లు ప్రయత్నించినా ఎలాంటి స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులలో ఆందోళన మొదలైంది. అతని ఆచూకీ లభించకపోవడంతో స్నేహితుల సాయంతో అక్కడి స్థానిక పోలీస్ స్టేషన్‌లో 'మిస్సింగ్ కేసు' కూడా నమోదు చేయించారు. తమ బిడ్డ ఆచూకీ కనుగొనేలా ఆదే శాలు ఇవ్వాలం టూ వారు తెలంగాణ హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిష న్‌పై బుధవారం న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్‌రెడ్డి నేతృత్వంలో కీలక విచారణ జరిగింది. ఫి న్‌లాండ్‌లో భారతీయ విద్యార్థి అదృశ్యం కావడం పై తక్షణమే పూర్తి వివరాలతో కూడిన వివరణ ఇవ్వాలంటూ న్యాయమూర్తి కేంద్ర విదేశాంగ శాఖను ఆదేశించారు. అదృ శ్యంపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను నివేదించాలని స్పష్టం చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ఫిన్‌లాండ్‌లోని భారత రాయ బార కార్యాలయం, తెలం గాణ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

యువశక్తితోనే దేశ పురోగమనం

రోజ్‌గార్ మేళాల ద్వారా 12 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్:యువ శక్తి బలం గా ఉంటేనే దేశం పురోగమిస్తుందన్నది ప్రధాని న రేంద్ర మోడీ సంకల్పమని, అందుకే ఆ దిశగా అ నేక కార్యక్రమాలు చేపట్టారని, నిరుద్యోగ సమస్య ను నిర్మూలిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తె లిపారు. నగరంలోని ఆర్‌టిసి కళాభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ప్రధాన మంత్రి విక్షిత్ భా రత్ రోజ్‌గార్ యోజన' కార్యక్రమానికి కేంద్ర మం త్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ 38 దేశాలను అనుసంధానం చేసుకుంటూ మన దేశం కుదుర్చుకు న్న 9 ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్స్ ద్వారా మన యువ శక్తికి అనేక రకాల అవకాశాల కు బాటలు పడుతున్నాయని, మన యువత నైపుణ్యానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందన్నారు. అభివృద్ధి చెందిన దేశానికైనా అసలైన బలం శ్రామిక శక్తి, యువశక్తి అని ఆయన తెలిపారు. మౌలిక వసతుల్లో కీలకమైన రైల్వేలు, రహదారులు, పారిశ్రామిక, సాంకేతికత, ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు అభివృద్ధికి దోహదపడతాయన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేందుకు 140 కోట్ల మంది సంయుక్తంగా సాగిస్తున్న ఈ అభివృద్ధి ప్రయాణం అత్యంత కీలకమైన దశలో ఉందన్నారు. ఏప్రిల్ 2020 నుంచి 2025 మధ్యకాలంలో 18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన 3.45 కోట్లకు పైగా యువత కొత్తగా దేశ ఫార్మల్ వర్క్ ఫోర్స్‌లో దేశాభివృద్ధి కోసం భాగస్వాములయ్యారని ఆయన వివరించారు. ప్రతి ఏడాది సుమారు 80 లక్షల మంది యువత దేశాభివృద్ధి యజ్ఞంలో శ్రామిక శక్తిగా అడుగుపెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో రోజ్‌గార్ మేళాల ద్వారా 12 లక్షలకు పైగా యువతకు ప్రభుత్వ ఉద్యోగాల కోసం అపాయింట్‌మెంట్ లేఖలను స్వయంగా ప్రధాని అందించారని ఆయన చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని, పిఎం కౌశల్ వికాస్ యోజన ద్వారా దేశవ్యాప్తంగా 1.64 కోట్లకుపైగా యువతకు శిక్షణ ఇచ్చామని ఆయన తెలిపారు. ఈ వికసిత భారత్ రోజ్‌గార్ యోజన దేశ ఉపాధి వ్యవస్థలో ఒక గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

రైతు డిక్లరేషన్‌ను బొందపెట్టిన రేవంత్

• కాంగ్రెస్ పాలనలో రైతుల భద్రతకు భరోసా లేదు
• కేబినెట్ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలి
• సిద్దిపేట మీడియా సమావేశంలో హరీశ్‌రావు

మన తెలంగాణ/ సిద్దిపేట ప్రతినిధి: రాహుల్ గాంధీ స్వయంగా వరంగల్‌లో ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి బొంద పెట్టారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వడంతో పాటు 500 బోనస్ ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం రాహుల్‌గాంధీ పుట్టినరోజే కేంద్ర సర్కార్ నిర్ణయించిన ఎంఎస్పీ ప్రకారమే కొంటామని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పంటలు మాత్రమే కొంటామని మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. మిగతా పంటలు రైతులు దళారులను అమ్ముకొని నష్టపోవాలా అని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అన్నిరకాల పంటలకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తామని మాయమాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారన్నారు.అలాగే పప్పు దినుసులతో పాటు నూనె పంటలను 25 శాతమే కేంద్రం కొనుగోలు చేస్తుందని మిగతా 75 శాతం పంట తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని రైతులు నష్టపోవాలా అని ప్రశ్నించారు. ఎకరానికి రెండు యూరియా బస్తాలే ఇస్తామని కొత్తగా యాప్ పెట్టి, సర్క్యులర్ జారీ చేసి ఆ రెండు బస్తాల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. పోలీసు బందోబస్తు మధ్య పోలీస్ స్టేషన్లలో యూరియా పంచడం అత్యంత దారుణన్నారు. ఎన్నికల ముందు అన్ని పంటలకు ఇస్తామని మాయమాటలు చెప్పారన్నారు. 33 రకాలకు బోనస్ ఇస్తామని ఇప్పుడేమో 7 రకాలకు కుదించారన్నారు. రైతుల ఖాతాల్లో 45 రోజుల్లో 9 వేల కోట్ల రైతు బంధును వేస్తామని సిద్దిపేట నియోజకవర్గం నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో చెప్పిన రేవంత్‌రెడ్డి 90 రోజులు గడుస్తున్నా ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతు బంధు వేసినప్పుడల్లా ఒక సమావేశం నిర్వహించి గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. మన రాష్ట్రంలో వరి విపరీతంగా పండుతుందని 2021—22లో కేసీఆర్ హయాంలో రికార్డు స్థాయిలో 92 లక్షల టన్నులు పండితే, కేంద్రం కొనకపోయినా ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి కొనుగోలు చేసిందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం రైతుల పట్ల దారుణంగా వ్యవహరిస్తూ తడిగుడ్డతో గొంతు కోస్తుందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రూ.29,358 వేల కోట్ల రైతుబంధు బాకీ పడిందన్నారు. రైతు బీమా ఆగలేదని బరాబర్ పడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడటం సరికాదన్నారు. జనవరి నుంచే రైతుబీమాను బంద్ చేశారని ఆరోపించారు. దీంతో 7,600 మంది చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా అందలేదన్నారు.

భట్టి, శ్రీధర్‌బాబు, ప్రేమ్‌సాగర్ బందిపోట్లు

• సింగరేణి వనరులను దోచుకుంటున్నారు
• రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగబోతున్నాం
• తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

మన తెలంగాణ/పెద్దపల్లి ప్రతినిధి: గత నాలుగు రోజులుగా బాయి బాట కార్యక్రమంలో భాగంగా చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, రామగుండం, మంథనిలోని బొగ్గుబాయిలను సందర్శించామని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి ప్రాంత వనరులను శ్రీధర్‌బాబు, ప్రేమ్‌సాగర్ రావు దోపిడికి పాల్పడితే, రాష్ట్ర స్థాయిలో వీరికి భట్టి విక్రమార్క తోడయ్యారు. ఈ ముగ్గురు బందిపోటు దొంగలు ప్రజల సమస్యలను వదిలి అక్రమ సంపాదన మీద పడ్డారన ఆమె విమర్శించారు. శ్రీధర్‌బాబు విషయంలో ఆయన తమ్ముడు శ్రీనుబాబు పెత్తనం చెలాయిస్తున్నాడని, భట్టి విక్రమార్క వాళ్ల కుటుంబసభ్యులు అధికారులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ లంచం అడుగుతున్నారని ఆమె విమర్శించారు. బై వన్ గెట్ వన్ అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి మనకు ఈ పరిస్థితి దాపురించిందని ఆమె అన్నారు. వీళ్ల ప్రజలను పట్టించుకోకుండా ఇసుక, మట్టి, బూడిద దందా చేస్తున్నారన్నారు. మేము బాయిబాట పట్టగానే బీజేపీ వాళ్లు కూడా అందరూ బాయిబాట పట్టారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలంటే ప్రశ్నించేందుకు, కార్మికుల బాధలు తెలుసుకునేందుకు వారి వద్దకు వెళ్తాయి కానీ పనిచేయాల్సిన వాళ్లు కూడా ఆందోళన చేయటమంటే కార్మికులను కన్‌ఫ్యూజ్ చేయటమేనని ఆమె సింగరేణికి ఎక్కువ బ్లాక్‌లు కేటాయించాలని, డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఆమె వెంట పలువురు జిల్లా టీఆర్ఎస్ నాయకులున్నారు.

OMKARA ASSETS RECONSTRUCTION PVT LTD.

ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

CIN No.U67100TZ2014PTC020363

రిజిస్టర్డ్ ఆఫీస్: నెం.9 ఎం.పి. నగర్, 1 స్ట్రీట్, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్ 641607, తమిళనాడు.

కార్పొరేట్ కార్యాలయం: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్ ఆర్.జి. గడ్కరీ చౌక్, దాదర్ (పశ్చిమ), ముంబై-400028

ఇ-మెయిల్ : karthi.govindasamy@omkaraarc.com అధీకృత అధికారి మొబైల్ నెం.: + 91-93446 84194 / 98840 62068 / 99623 33307

[అనుబంధం-IV-A] (రూల్ 9(1) తో చదువబడు 8(6) నిబంధనలను చూడుము)

స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన

[illegible] (FIHFCL) [illegible] (OARPL) [illegible] 26.02.2021 [illegible] OARPL [illegible] (SARFAESI) [illegible] 13(2) [illegible] (4) [illegible] OARPL [illegible] "ఎక్కడ ఏలా ఉంది, ఏది ఏలా ఉంది మరియు ఏదైతే ఎలా ఉందో అది అలాగే" [illegible] 13(2) [illegible]

రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు	శ్రీ ఏ. అంజనేయులు & శ్రీమతి. అంగులూరి కుమారి & మెస్సర్స్ సుబ్బమ్మ హెయిర్ ఎంటర్ ప్రైజెస్

సెక్యూర్డు ఆస్తి వివరములు : ఎస్‌ఆర్‌ఓ వేములవాడ వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7618/2018 తేది.14.09.2018 ప్రకారం ఆస్తి శ్రీ. అంగులూరి అంజనేయులు, తండ్రి. శ్రీ. గాలిల్ కు చెందియున్నది. [illegible] తెలంగాణ రాష్ట్రం రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా వేములవాడ, [illegible] మొత్తం 607.00 చ.గ.లలో 363.00 చ.గ.లు తత్సమానమైన (304.92) చ.మీ.ల విస్తీర్ణము గల స్థలం [illegible] నెం.1-49 [illegible]

ఆస్తి యజమాని:	శ్రీ అంగులూరి అంజనేయులు	
13(2) క్రింద నోటీసు తేది 12.12.2019	భౌతిక స్వాధీనత తేది 21.01.2021	తేది. 19.06.2026 నాటికి రావలసిన బకాయిలు రూ.47,58,782 [illegible]
రిజర్వు ధర : రూ.15,30,000/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై వేలు మాత్రమే)	రిజర్వు ధరలో 10% ధరావత్తు రూ.1,53,000/- (రూపాయలు ఒక లక్ష యాభై మూడు వేలు మాత్రమే)	బిడ్డు పెంపుదల మొత్తం రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) / ఆస్తి తనిఖీ తేదీ & సమయం [illegible]
ఖాతా వివరములు	ఖాతా నెం.344905000929, [illegible] ఓంకార పిఎస్ 22/2020-21 ట్రస్ట్, బ్యాంక్ పేరు : ఐసిఐసిఐ బ్యాంక్, బ్రాంచ్ : BKC Mumbai, IFSC Code : ICIC0003449	
ఇ-వేలం తేదీ & సమయం 15 జూలై, 2026 బుధవారం ఉ॥ 11.00 నుండి మ॥ 12.00 వరకు	ధరావత్తు ధృవీకరణ/ కెవైసి పత్రములు/ పాల్గొనుటకు వినతి, బిడ్డు దాఖలుకు ఆఖరి తేదీ & సమయం 13 జూలై, 2026 సోమవారం సా॥ 4.00 గం॥లోగా	

వేలము యొక్క నియమ నిబంధనలు : 1. అమ్మకం యొక్క విస్తారిత నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వారి (OARPL) వెబ్‌సైట్ : అనగా http://omkaraarc.com/auction.php కు లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://www.bankeauctions.com కు రిఫర్ చేస్తూ అనుసంధానం చేయదమైనది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకము కొరకు చట్టబద్ధ నోటీసు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6)క్రింద రుణఖాతాకు సంబంధించి రుణగ్రహీత(లు) లకు 15 (పదిహేను) రోజులు తక్కువ కాకుండా తప్పనిసరి నోటీసుగా వర్తించును, పైన తెలిపిన బకాయిలు తేది.20.06.2026 నుండి తదుపరి వడ్డీ మరియు అన్ని వ్యయములు [illegible] అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ [illegible] మేరకు ఆస్తిని అమ్మబడును.

తేది : 20.06.2026
ప్రదేశం : చెన్నై

(కార్తి గోవిందసామి)
మొబైల్ నెం. 9344684194
అధీకృత అధికారి, ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(Omkara PS 22/2020-21 ట్రస్టు యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు)

మా సమస్యల పరిష్కారానికి సహకరించండి

• కెటిఆర్‌కు స్వచ్ఛ ఆటో రిక్షా కార్మిక యూనియన్ వినతి

మనతెలంగాణ/హైదరాబాద్ : తమ సమస్యల పరిష్కారం కోసం మద్దతు ఇవ్వాలని కోరుతూ స్వచ్ఛ ఆటో రిక్షా టిప్పర్ కార్మిక యూనియన్ ప్రతినిధులు శుక్రవారం నంది నగర్ నివాసంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆటో కార్మికులకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని, స్వచ్ఛ ఆటో సేకరించే కార్మికులకు కార్పొరేట్ గౌరవం, అధికారిక గుర్తింపుతో పాటు ప్రతి కార్మికునికి తప్పనిసరిగా జీవిత బీమా, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో మహిళా కార్మికులకు కనీస వసతులు, వాష్‌రూమ్స్, టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యార్డు యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఇంటి చెత్త సేకరణ జీవో, బల్క్ గార్బేజ్ జీవోలను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులకు ఎవరూ ఇళ్లు అద్దెకు ఇవ్వడం లేదని, కాబట్టి అర్హులైన ఆటో టిప్పర్ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ అధికారులపై దాడి దారుణం

ట్రెసా అధ్యక్షుడు వంగా ఖండన

మన తెలంగాణ/హైదరాబాద్ : ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు సెక్షన్ 164, బిఎన్ఎస్ఎస్ 2023 (ఓల్డ్ సిఆర్‌పిసి సెక్షన్ 145) కింద భూమిని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లిన అబ్దుల్లాపూర్ మెట్ మండల రెవెన్యూ అధికారుల మీద దౌర్జన్యం చేయడాన్ని తెలంగాణ రెవె న్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల మీద దాడి చేయడం సెక్షన్.132, బిఎన్ఎస్ ప్రకారం శిక్షార్హం. కావు న దాడి చేసిన వ్యక్తుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) డిమాండ్ చేసింది. ప్రభుత్వ పథకాల అమలుతో పాటు నిత్యం ప్రజలలో ఉండే రెవెన్యూ ఉద్యోగుల, అధికారుల మీద దాడి చేయడం ప్రభుత్వం మీద దాడి చేసినట్లే.

ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించి వెంట నే కఠిన చర్యలు తీసుకోవాలని తద్వారా ఇటువంటి ఘటనలు పునరావృతం కా కుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. విధి నిర్వహణ సమయంలో రెవెన్యూ ఉద్యోగులు, అధికారులకు తగిన భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ట్రెసా కోరుతుంది.